హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

304697

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

ఉదయం • హైదరాబాదు • గురువారం • 11-12-1975

THE ANDHRA PATRIKA
Regd. H/HD. 231

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62 • సంచిక: 246 • పుటలు: 4 • వెల: 25 పైసలు



వచ్చే ఏడాది రాష్ట్రానికి రు. 300 కోట్ల ప్రణాళిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 10: రాష్ట్రం లో ప్రణాళిక కు వచ్చే సంవత్సరం ప్రభుత్వం 300 కోట్ల రూపాయలను కేటాయించవ సిన్నదనిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ నొక్కి వక్కాణించారు.

ముఖ్యమంత్రిగా శ్రీ వెంగళరావు 2సంవత్సరాలకాలం పూర్తి చేసినందుకు రాష్ట్రకాంగ్రెస్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు శ్రీ వీర మాచనేని వెంకట నారాయణ ఆధ్యక్షతన గాంధీభవన్‌లో జరిగిన అభినందన సభలో తమకు జరిగిన సన్మానానికి ప్రత్యుత్తర మిస్తూ, ముఖ్యమంత్రి పదవిని తాము స్వీకరించినప్పుడు రు. 90 కోట్లుగావుండే ప్రణాళిక కేటాయింపు మొదటి సంవత్సరం రు. 140 కోట్లకు పెరిగిందని, ఈ సంవత్సరంలో 200 కోట్లు కేటాయించడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

పదవీ బాధ్యతను తాము స్వీకరించినప్పుడు రాష్ట్రం ఆర్థికంగా ఎంతో క్లిష్టమైన పరిస్థితిలో వుండేదని, బకాయిలను, పన్నులను రైతులకు, పన్ను చెల్లించే వారికి కష్టంకలిగించకుండా వసూలు చేయడం ద్వారా ఆర్థిక వనరులను పెంపొందించామని, ముఖ్యమంత్రి చెప్పారు.

తాము ముఖ్యమంత్రిగా గానీ వ్యక్తిగానీ తమ జీవితంలో సాధించినది రాష్ట్రసమైక్యతను కాపాడటమేనని పరస్పర వైషమ్యాలతో కక్షలతో అభిప్రాయ భేదాలతో సంఘర్షణలకు దిగుతున్న తెలుగు ప్రజలందరినీ ఒకటిగా చేర్చామని తాము సంతృప్తి చెందుతామని ముఖ్యమంత్రి అన్నారు. అతి క్లిష్టమైన పరిస్థితిలో బాధ్యత తీసుకుని జయప్రదంగా బాధ్యతని నిర్వర్తించడానికి ప్రజలు ప్రభుత్వోద్యోగులు ఇచ్చిన అందదండ లేకారణమని తాము విశ్వసిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

అంతకుముందు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ పదకు అధ్యక్షత వహిస్తూ భాషాయుక్త రాష్ట్రాలకు ప్రాతిపదిక అయిన ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు వారి మధ్య కలకతలువచ్చి ఆంధ్రజాతి చిన్నాభిన్నం అయే ప్రమాదం నిర్మడిన పరిస్థితిలో ముఖ్యమంత్రి రాష్ట్ర నాయకత్వ బాధ్యతను స్వీకరించి సమైక్యతను సద్భావాన్ని శ్రీ వెంగళరావు పెంపొందించారన్నారు.

ఇంతవరకూ ఎన్నడూ ఒకనాయకునికి విజయోత్సవాలు ఈవిధంగా జరుగనిది ఇవాళ ప్రజలు శ్రీ వెంగళరావు విజయాన్ని పురస్కరించుకుని ఉత్సవం జరుపుకుంటున్నారంటే అది ఆయన వ్యక్తిత్వానికి చిహ్నమని ఆయన చెప్పారు. తమ 60 ఏళ్ళ జీవితంలో 45 ఏళ్ళ కాంగ్రెస్ సేవలో ఈ రెండేళ్ళలో శాసన సభ్యులకు, కార్యకర్తలకు లభించిన గౌరవం, ప్రజల ఆదరణలాను మరెన్నడూ చూడలేదని అన్నారు.

అన్నివర్గాల వారికీ శ్రీ వెంగళరావు మేలు చేస్తున్నారని, అడగనిదే, సమ్మె జరుపనిదే ఉద్యోగులకు జీతాలు పెంచినవారు బహుశా ఆయన ఒక్కరే కావచ్చునని- శ్రీ వెంకట నారాయణ అన్నారు. ఈనాడులజడులో ఉల్లర్లు లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశే ఒకటే నన్నారు.

అవసరమైతే ప్రాణత్యాగానికి సిద్ధం

శ్రీ వెంగళరావు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ తమ కీనాడు కీర్తివచ్చినా, అపకీర్తి వచ్చినా, అది తమది కాదని, పార్టీదేనని పార్టీ ప్రతినిధిగా మాత్రమే తాము పరిపాలన సాగిస్తున్నామని అన్నారు.

"నేను సార్టీ లట్టమును స్థాయినించి నచ్చిన వాణ్ణి. కార్యకర్త స్థాయినించి పైకి వచ్చినవాణ్ణి. పార్టీకోసం అవసరమైతే ప్రాణాన్ని అర్పించడానికి సిద్ధపడినవాణ్ణి' అని శ్రీ వెంగళరావు హర్షధ్వనాల నడ్వ అన్నారు.

సంజీవయ్యకు కృతజ్ఞత

శ్రీ బ్రహ్మానందరెడ్డి తరువాత నాయకత్వం సమస్య తలఎత్తినప్పుడు అప్పటి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య తమ పేరును ప్రధానికి సిఫార్సు చేశారని, అప్పట్లో అది జరుగకపోయిన ఆతరువాత రెండేళ్ళకు మళ్ళీ నాయకత్వ సమస్య తలఎత్తినప్పుడు శ్రీమతిగాంధి ఆవిషయాన్ని గుర్తుంచుకుని తమకు బాధ్యతఅప్పగించారని, రాష్ట్ర ప్రజలకు సేవచేసే ఈ అవకాశాన్ని కల్పించిన స్వర్గీయ సంజీవయ్యకు తాము ఎప్పుడు కృతజ్ఞులై వుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

నదీజలాల వివాద పరిష్కారంగురించి ప్రస్తావిస్తూ, ట్రిబ్యునల్స్ ముందుతేలకుండా పడివున్న గోదావరీజలాల వివాదంపై ముందు ముందు ఎవరైనా విమర్శించినా ఫరవాలేదు అనే ధైర్యంగా మహారాష్ట్ర కర్ణాటక, మధ్యప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాలు ఒప్పందాలు చేసుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

భూసంస్కరణలను తమ ప్రభుత్వం అమలు పరచదని సరవలేదని కొందరు విమర్శించారని తాను ఒకప్పుడు భూస్వాములకు వ్యతిరేకంగా భూసంస్కరణలకోసం ఉద్యమాన్ని ఖమ్మంజిల్లాలో నడిపి జైలు శిక్షను అనుభవించిన వాడినని, దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మిగిలిన రాష్ట్రాలు కన్నాకూడా కచ్చితంగా భూసంస్కరణలు అమలు జరిగి తీరుతాయని హామీ ఇస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే పారిజనులకు ఇళ్ళస్థలాల సంపిణీలు కూడా రాష్ట్రం మిగిలిన రాష్ట్రాలకన్నా కూడా ముందుకు, వేస్తోందన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ప్రధాన

(3 కాలం చూడుడు)



ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును సచివాలయంలో 10 వ తేదీ సాయంత్రం సచివాలయోద్యోగుల సంఘాలన్నీ కలిసి అభినందించాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్ ఆయనకు పూలమాల వేశారు. తరువాత నిజాం కాలేజి ఆవరణలో జరిగిన బహిరంగసభలో నగర పౌరసమితివారు ముఖ్యమంత్రిని అభినందించారు.

తెలుగుజాతి గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింప చేస్తూ ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి కృషి

అభినందన సభలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 10: ఎట్టి పరిస్థితుల్లోనయినారేఆంధ్రప్రదేశ్ సమైక్యతను సంఘటిత పరస్తూ, అతివేగంగా అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచి, తెలుగుజాతి గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింపజేయడానికి తమ మంత్రివర్గం శక్తివంచన లేకుండా కృషి కొనసాగిస్తుందని ముఖ్యమంత్రి శ్రీజలగంవెంగళరావు నేడిక్కడ నిశదం చేశారు.

తమ మంత్రివర్గ పాలనలో రెండు సంవత్సరాలు ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకుని నగర పౌర సంఘం నిజాంకళాశాల మైదానంలో జరిపిన అభినందన సభలో మాట్లాడుతూ, ప్రజలు జరిపే ఈ సన్మానం తమలో మరింత ఉత్సాహాన్ని, బలాన్ని కలిగించినదనీ, ఎలుపై ప్రజలు కనబరిచే ఈ విశ్వాసం తమ బాధ్యతలను మరింత పెంచినదని భావిస్తున్నామని ఆయన అన్నారు.

రాష్ట్రంఅతిక్లిష్టదశలో వున్నప్పుడు శాసన సభా కాంగ్రెసుపక్షం, (ప్రధానమంత్రి తమపై చాలా పెద్దబాధ్యతను పెట్టారనీ, ఆబాధ్యతను వారి అభిమానానికి అర్హులమనిపించుకునేట్లుగా తాము నిర్వర్తించడానికి ముఖ్యకారకులు ప్రభుత్వోద్యోగులు, ప్రజలేనని, అందుకు వారికి సర్వదా కృతజ్ఞులమని ముఖ్యమంత్రి చెప్పారు.

ఢిల్లీలో ఒకప్పుడు తెలుగువాళ్లంటే కీచులాడుకునే వాళ్ళనే అపహేళన కొనసాగగా, ఈనాడు భారతదేశంలో తెలుగు వారికి ఉన్నత స్థానం లభించిందనీ, ఇందుకు ప్రపంచ తెలుగు మహాసభలు తోడ్పడినవని ఆయన అన్నారు. ఎన్నో బేధాభిప్రాయాలు, అనుమానాలతో చిన్నాభిన్నమయిన రాష్ట్రంలో ఈనాడు మంచినాతావరణం ఏర్పడినందుకు తాము చాలా గర్వపడుతున్నామన్నారు. ఉద్యోగాల విషయంలో గానీ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో గానీ, మరే సందర్భంలోనే గానీ ఆరు సూత్రాల ప్రణాళికను తు. చ. తప్పకుండా, నిర్భయంగా, చిత్తశుద్ధితో తాము అమలు చేయగల్గడమే ఈ వాతావరణానికి తోడ్పడినదన్నారు.

ప్రధానమంత్రి ప్రకటించిన 20 సూత్రాల పథకం అమలు కూడా శ్రద్ధగా తమప్రభుత్వం జరుపుతున్నదనీ. హరిజన గిరిజన ఇతర బలహీన వర్గాల అభివృద్ధికై, ముఖ్యంగాఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూముల పంపకంలో చురుకుగా పని జరుగుతున్నదనీ, భూసంస్కరణల అమలు వచ్చే జూన్ నాటికి పూర్తి చేయాలన్న దృఢయంలో ప్రభుత్వం వున్నదనీ కాంగ్రెసు పార్టీ ఆశయాలకు అనుగుణంగా నాయకురాలు శ్రీమతిగాంధి గౌరవాన్ని నిలబెట్టేవిధంగా పుష్కలంగా వున్న వనరులతో రాష్ట్రాన్ని ప్రజల అందదండలతో ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోగలమని ఆయన చెప్పారు.

సభకు శాసన సభాపతి శ్రీ రేబాల దశరథ రామిరెడ్డి అధ్యక్షత వహిస్తూ, రెండు ఉద్యమాలతో అట్టుడుగునున్న తరుణంలో రాష్ట్రానికి నాయకత్వం వహించి ధైర్యంగా, దీక్షాదక్షతలతో సరిపాలనా బాధ్యతలు నిర్వహించి, రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తెచ్చిన శ్రీ వెంగళరావు బహుధా ప్రశంసనీయులన్నారు.

సినీ కవిశ్రీ సి. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ, చెప్పింది చేయడం, చేసేదేచెప్పడం ముఖ్యలక్షణాలుగా గల శ్రీ వెంగళరావు చిన్నాభిన్నంగా వున్న రకరకాల మనస్తత్వాలను ఒక్కటిగా జేసి, చెదుకబడ్డజాతిని ముందుకు నడపడంలోనిప్రగతి నాడి దృక్పథానికి ముఖ్యంగా సాంస్కృతిక దృక్కోణానికి అభినందనీయులు అన్నారు. ఆయన అభ్యుదయ జీవితంలో గడిచిన రెండేళ్ల మొదటి అధ్యాయంమాత్రమే నన్నారు.

ప్రారంభంలో, వాణిజ్య, పారిశ్రామిక మండలి ఉపాధ్యక్షుడు శ్రీ మంగీలాల్ సురానా సన్మాన పత్రాన్ని పౌరసంఘం తరపున ముఖ్యమంత్రికి సమర్పించారు. వివిధ రంగాలకు చెందిన అనేకమంది ప్రముఖులు అసంఖ్యాక సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రిని పుష్పమాలలో ముంచెత్తారు.

జయాభినందనలు

హైదరాబాదు, డిసెంబరు 10 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ముఖ్యమంత్రి పదవిని స్వీకరించి ఇవాళటికి రెండేళ్ళు అయిన సందర్భములో అనేకమంది ఆయనకు ఉదయం ఇంటివద్ద, సచివాలయములోను నిజయాభినందనలు అందచేశారు. అందులో ఆయన సహచరులు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, అధికారులు, అనధికారులు ఉన్నారు. అనేకమంది వారికి పుష్పహారాలు సమర్పించారు.

14 మంది క్రీడా కారులకు అర్జున్ అవార్డులు

న్యూఢిల్లీ, డిశంబరు 10 : ప్రముఖ టెన్నిస్ ఆటగాడు శ్రీ వి. జె. అమృతరాజుకు, హాకీ ఫార్వర్డ్ అశోక్‌కూర్‌కు 1974 సంవత్సరానికి అర్జున అవార్డులు లభించాయి. ఈ సంవత్సరం మొత్తం 14 మందికి ఈ అవార్డులు ప్రకటించారు.

త్వరలో ఏర్పాటుకానున్న ఒక సమావేశంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ ఈ అవార్డులను అందచేస్తారు.

ప్రతిపక్షాల కుయత్నం ప్రధాని గాంధి విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : రాజ్యాంగ రచయితలు తామే సర్వజ్ఞులమని భావించలేదని, అలాగే తాము రూపొందించిన రాజ్యాంగాన్ని, రాలం, పరిస్థితులు మారినప్పుడు వాటికి అనుగుణంగా మార్చరాదని కూడా వారు అనుకోలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు.

భారత రాజ్యాంగ రచయితలు విప్లవవాదులే తప్ప యథాతథ సిద్ధాంతవాదులు కాదని, ప్రధాని అన్నారు.

రాజ్యాంగ రచయితలు ఆర్థిక సంబంధాలలో రానున్నమార్పులను ముందే వూహించారని, తమ వూహలను ఆదేశసూత్రాలలో వారు పేర్కొన్నారని ఆమె అన్నారు. ఈ ఆదేశ సూత్రాల ననుసరించే రాజ్యాంగ సవరణలను చేయడం జరుగుతోందని చెప్పారు.

పార్లమెంటు సెంట్రల్ హాలులో నేడు రాజ్యాంగం, భారతదేశంలో పార్లమెంటు, భారత రిపబ్లిక్ 25 సంవత్సరాల చరిత్ర అనే రెండు గ్రంథాలను విడుదలచేస్తూ రాజ్యాంగాన్ని కూలద్రోయడానికి, కొన్ని ప్రతిపక్షాలవారుచేసిన కుయత్నాలను ప్రధాని నిశితంగా విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థవల్ల రక్షణను పొందిన వారే ఆ ప్రజాస్వామ్య వ్యవస్థను కూలద్రోయటానికి ప్రయత్నించడం విచిత్రమైన విషయమని ప్రధాని అన్నారు.

శాసనసభల కార్యకలాపాలను సవ్యంగా నిర్వహించడానికి నిర్దేశించిన నిబంధనలనే ఈ కార్యకలాపాలకు అవరోధం కల్పించడానికి కొందరు వినియోగించుకోవడం విచారకరమైన విషయమని, శాసనసభల అధికారాన్ని రద్దుచేసే ప్రయత్నాలను ప్రతిఘటించవలసివున్నదని ప్రధాని అన్నారు.

రాజ్యాంగం ప్రజల సంప్రదాయాలకు, ఆశయాలకు ప్రతిరూపమని, అయితే ఇది కేవలం ఒక నిబంధనావళిమాత్రం కాదని ప్రధాని చెప్పారు. ఆశయాలను ఆచరణలో పెట్టడానికి, రాజ్యాంగం చట్టబద్ధమైన సాధనసంపత్తిని సమకూరుస్తుందన్నారు. గతంనించి ఉత్పన్నమైన, ప్రస్తుతంవున్న, మరుగు రాబోయే సమస్యలకు రాజ్యాంగం పరిష్కారాన్ని సూచించవలసి వున్నదని చెప్పారు.

రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ జి. మురహరి మాట్లాడుతూ, ఈ రెండు గ్రంథాలను, అతి స్వల్పకాలంలో వెలువరించినందుకు లోక్‌సభ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎల్. షక్‌దర్‌ను అభినందించారు.

ఈ గ్రంథం ప్రతులను ప్రధాని శ్రీమతి గాంధికి శ్రీ షక్‌దర్ బహూకరించారు.

బస్సు యజమాన్లకు రు. 48 వేల జరిమానా విధింపు

విజయవాడ, డిశంబరు 10: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలోనూ, పలువురు బస్సు యజమానులనుంచి వివిధ నేరాలకుగను కృష్ణాజిల్లా ప్రాంత రవాణాధికారులు రు. 47,970 జరిమానా విధించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలను పరంతా ఉల్లంఘించినవారే.

మొత్తం 63 కేసులలో ఈ నేరాలు జరిగినట్లు అధికారులు ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు. పరిమితికిమించిన వేగంతో బస్సులు నడపడాన్ని అరికట్టేందుకు అధికారులు ఈ నగరంలో తగు చర్యలు తీసుకుంటున్నారు. ఒక్క నెలలో ఇలాంటి 21 నేరాలను అధికారులు పట్టుకున్నారు

బంగ్లాదేశ్‌లో తొలి పాక్ రాయబారి

ఢాక్కా, డిశంబర్ 10 : బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ తొలి రాయబారిగా మహమద్ ఖుర్షీద్ నియుక్తులైనారు.

ఈ విషయం నేడు ఢాక్కాలోను ఇస్లామాబాద్‌లోనూ కూడా వెల్లడి చేయబడింది.

మిరి ఉక్కుమిల్లుల ఉత్పత్తిపై ఎక్సైజు సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : చిన్నతరహా ఉక్కు మిల్లుల ఉత్పత్తులపై ప్రస్తుతం విధిస్తున్న ఎక్సైజు సుంకాన్ని టన్నుకు రు. 200 నుండి రు. 50కి తగ్గించారు. ఈ తగ్గింపు వెంటనే అమలులోకి వస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

అనేక చిన్నతరహా ఉక్కు మిల్లులు మూసి వేయబడవలసిన పరిస్థితి ఏర్పడటంతో అక్షణ సహాయంగా ఈ చర్య తీసుకోబడింది. ఈ మిల్లులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి త్వరలో సమగ్ర పరిశీలన జరుగగలదు.

మంచిర్యాల. లక్సెట్టి పేటల్లో కాంగ్రెస్ వాదుల ఊరేగింపు

మంచిర్యాల, డిశంబరు 10: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మంత్రివర్గపాలనలో రెండు సంవత్సరాలు ముగిసిన సందర్భంగా యిక్కడ, లక్సెట్టిపేటలో కాంగ్రెసువాదులు రిటెన్యూ మంత్రి శ్రీ పి. నర్సారెడ్డి ఆధ్వర్యంలో పూరేగింపులు జరిపారు.

పూరేగింపు అనంతరం' యిక్కడ వసంత టాకీసులో జరిగిన పెద్ద సభలో మంత్రి శ్రీ నరసారెడ్డి మాట్లాడుతూ, శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రి అయ్యాక తెలుగుజాతి సమైక్యతను కాపాడటమేగాక సుస్థిరమైన, సమర్థవంతమైన సరిపాలనలో రాష్ట్రానికి అభివృద్ధిజేసి, వెనుకబడిన వారిని, వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తీసుకుపోవడానికి ధైర్య సాహసాలతో కృషి చేయడం ప్రశంసనీయమని చెప్పారు.

ఆయన తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు: ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, అడుగుజాడలలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రగతిశీల పథకాలను, భూసంస్కరణలను చాలా శ్రద్ధగా అమలు చేస్తున్నారు. వారు ఈ విషయంలో చూపుతున్న ధైర్య సాహసాలు పెచ్చుకోతగినవి.

గోదావరి నదీ జలాల తగాదాను సామరస్యంగా పరిష్కరించి తెలుగు ప్రజకు, ముఖ్యంగా అదిలాబాద్‌జిల్లావాసులకు ఎంతో ఉపకారం చేశారు. వారు చూపిన చొరవ, దూరదృష్టివల్లనే పోచంపాడు పూర్తి పథకం, గోదావరి ఉత్తర కాల్వ, స్వర్ణ ప్రాజెక్టుల నిర్మాణం చేసుకునే భాగ్యం మనకు కలిగింది.

రెండు ఉద్యమాలతో తల్లడిల్లిపోయిన రాష్ట్రానికి ఆంధ్ర, తెలంగాణ బేధాలు రూపుమాపి తెలుగు జాతిఅంతా ఒకటేనని దిక్కులు పిక్కటిల్లేట్లు లోకానికి చాటి చెప్పిన ప్రపంచ తెలుగు మహా సభలు శ్రీ వెంగళరావు నాయకత్వానికే పన్నెత్తిచ్చినవి.

హరిజనులకు ఇళ్ల స్థలాలు యివ్వటం, బంజర్లు పంచడం, పేదలైన వారికి ఋణాలిచ్చి ఉపాధికల్పనా సూత్రాలు చూపించడం, రాష్ట్రంలో పరిశ్రమల వ్యాప్తి, వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి వారి సహచరులపైన మేమే చేస్తున్న కృషిలో ప్రజ లిచ్చిన సహకారానికి ధన్యవాదాలు' తెలుపుతున్నాను. ఇంతకంటే ఎక్కువగా ముందుందు ప్రజలు తోడ్పడి కాంగ్రెసు ప్రభుత్వాన్ని బలపరుస్తారని ఆశిస్తున్నాను.

సభకు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ అర్జునరావు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు, శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ ముఖాషిర్‌షా, మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. వి. రమణయ్య, శాసన సభ్యుడు శ్రీ కిషన్‌రావు, సంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మురళీమోహన్‌రావు, యువజన కాంగ్రెసు సర్దాన శ్రీ టి.నాగయ్య కాంగ్రెసు ప్రభుత్వం శ్రీ వెంగళరావు నాయకత్వాన సాధించిన ఘన విజయాలను గురించి మాట్లాడారు.

(2 వ కాలం తరువాయి)

రైలుబ్బెలో నిలువు దోపిడీ

బరంపురం, డిసెంబర్ 10: మెకాపే నించి బరంపురానికి వస్తున్న ఒక పాసింజరుబండి రెండవ తరగతి పెట్టెలోకి సాయుధ బందిపోటు దొంగలు కొందరు జొరపడి పిస్తోళ్ళు చూపించి ప్రయాణీకులను నిలువునా దోచుకున్నారు.

రాజేంద్ర బ్రిడ్జి రైల్వే స్టేషన్ వద్ద దోచుకున్న సొమ్ములో రైలు దిగి మాయమైనారు. వీరు దొంగిలించిన వస్తువులలో రెండుసెట్టెలు వున్నాయి. ఆ పెట్టెలలో లక్షరూపాయలుచేసే 98 కిలోల వెండి వుంది.

ఉద్యోగుల ప్రాంతీయ సంఘాలు విలీనం కావాలి: ముఖ్యమంత్రి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు,డిసెంబరు 10:రాష్ట్రంలో ఆంధ్రా, తెలంగాణా ప్రాంతాల వారీగావున్న ఉద్యోగుల సంఘాలన్నీ విలీనం కావాలని ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘాలన్నీ కలిసి నేటి సాయంత్రం సచివాలయ ప్రాంగణంలో జరిపిన సన్మానానికి సమాధానమిస్తూ, రాష్ట్రంలో ప్రజలు ప్రాంతీయ భావాలను విస్మరించి, సమైక్యంగా, ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ వాతావరణానికి అనుగుణంగానే ఉద్యోగులప్రాంతీయ సంఘాలు కలిసిపోయి ఒక్కటిగా పనిచేయాలని ఆయన వాంఛించారు.

ఉద్యోగుల సమస్యపట్ల ప్రభుత్వం సర్వదా సానుభూతితోనే వుంటుందనీ, తమ ప్రభుత్వంలో వారికి అన్యాయం జరుగదని హామీ నిస్తున్నామనీ ఆయన చెప్పారు. ఆ దృష్టితోనే వారి వేతనాలుగానీ, సులోకటి గానీ ఎప్పటికప్పుడు కాలహరణం కలుగకుండా మంజూరు చేసుకొస్తున్నామనీ, ప్రభుత్వ ఉద్యోగులు బాడ్జీలు కట్టుకుని, ఏధుల్లో, కేకలు వేసుకుంటూపోయే యే ప్రభుత్వం ప్రజలకు సేవ చేయలేదన్నది తమ ఖచ్చితాభిప్రాయమనీ, ముందు ముందు ఉద్యోగులకు విలీయినంతవరకు సమస్యలేవీ లేకుండా చూచే ప్రయత్నం జరుగుతుందనీ చెప్పారు. వారి గృహవసతి విషయం సానుభూతితో పరిశీలిస్తామన్నారు. ఉద్యోగుల అండ దండం వల్లనే తమ ప్రభుత్వం గత రెండేళ్లలో అనేక కార్యక్రమాలు అమలుపరిచి, ఎంతో అభివృద్ధిని సాధించగలిగిందనీ, అందుకు వారికి కృతజ్ఞులమనీ ముఖ్యమంత్రి చెప్పారు.

"ఉద్యోగుల అభిమానం పొందడం చాలా కష్టం. కానీ నేను అది పొందగలిగాను. అందుకు గర్వపడుతున్నాను" అని శ్రీ వెంగళరావు అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన సచివాలయం సెక్షన్ ఆఫీసర్ల సంఘాధ్యక్షుడు శ్రీ కృపానందం ప్రాంతీయపాడికపై కొన్ని సంఘాలు నడుస్తున్నప్పటికీ, వాటి ప్రతినిధులు మాత్రం ముఖ్యమంత్రి చూపినమార్గంలో సమైక్యంగానే పని చేస్తున్నామన్నారు. అవరోధ్యక్రమంగావున్న ఉద్యోగుల గృహవసతి సమస్య పరిష్కారం గురించి ముఖ్యమంత్రి శ్రద్ధ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రారంభంలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఇ. జగదీశ్వరరావు, తెలంగాణా యస్. జి. ఒ. ల సంఘం సచివాలయశాఖ అధ్యక్షుడు శ్రీ మజీద్‌సిద్దికీ శ్రీ వెంగళరావు ప్రభుత్వానికి 20 సూత్రాల పథకం మొదలయిన అభివృద్ధి కార్యక్రమాలచ్చింటిలో ఉద్యోగుల పూర్తి సహాయ సహకారాలు వుండగలవని హామీ నిచ్చారు. అనేక ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రికి పుష్పమాలలు సమర్పించారు.

నిజామాబాద్‌లో అభినందన సభ

నిజామాబాద్, డిశంబరు 10: రాష్ట్ర అవతరణనుండి పలుమంది ముఖ్యమంత్రులు పని చేశారు. కానీ శ్రీ జలగంగారి పరిపాలనలో ఒక విశేషంవున్నది. ఆయన హయాంలో సాధించిన పర్యవాతిశాలు. రాష్ట్రంలో కార్మిక శ్రేయస్సుకోసం కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రికి సి ఆలదడంలు అవసరం ఎంతోవుంది అంటూ ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి లూ సాయంత్రం పుర నుందిరంలో డి. సి. సి. ఏర్పాటు చేసిన జలగం అభినందన సభలో ప్రసంగిస్తూ అన్నారు. ఇప్పుడు ఏటా హరిజనులకోసం రు. 5 కోట్లు ఖర్చు చేస్తున్నాము. అవసరమైతే యీ మొత్తం యింకా పెంచడం కూడా జరుగుతుంది.

విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ రాజారాం తమ ప్రసంగంలో ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని అన్నారు.

సర్వశ్రీ ఎం. నారాయణరెడ్డి, డా. వి. చక్రధర్, శాసన సభ్యుడు ఎ. వి. నారాయణ రెడ్డి ఎం.ఎల్.సి. తదితరులు ప్రసంగించారు.

డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ మాధవరావు దేశపాండే సభకు అధ్యక్షత వహించారు.

భారత్‌కు కెనడా గోధుమ సప్లయ్

న్యూఢిల్లీ, డిశంబరు 10: కెనడాభారత్‌కు రు. 37.8 కోట్ల విలువ చేసే గోధుమలను అంతర్జాతీయ ఆహార సహాయకార్యక్రమం క్రింద సరఫరా చేస్తుంది. ఈ విషయాన్ని యిక్కడి కెనడా హైకమీషనరు శ్రీ జాన్ ఆర్. మేటి ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శికి తెలియ జేశారు.

గోధుమ, గోధుమపిండి 1975—76లో కెనడా సరఫరా చేస్తుంది.

నెల్లూరు, డిశంబరు 10: ఆదాయపు పన్ను ఇన్‌స్పెక్టర్లు యిటీవల కావలిలో ఒక వస్త్ర వ్యాపారి నుండి రెక్కామానని రు. 3 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

గిరిజన కార్పొరేషన్‌కు రు. కోటి: ప్రభుత్వం నిర్ణయం

భద్రాచలం, డిసెంబరు 10 : ఆటవీ ఉత్పత్తులను, ఇతర అత్యవసర వస్తువులను కొనుగోలు చేసే నిమిత్తం రాష్ట్రంలోని గిరిజన కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ శాఖలకు ఒక కోటి రూపాయలు యివ్వాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

గిరిజన కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. నూర్యనారాయణ ఇమ్మం బిల్లా శ్రీ వెంకటాపురంలో గిరిజన కార్పొరేషన్ అయిదవ శాఖకు ప్రారంభోత్సవం జరుపుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. 9 నెల రూపాయల ఖర్చులో గిరిజనుల వినియోగార్థం నిర్మించనున్న ఒక సాగకు బారన్‌కు కూడా శ్రీ నూర్యనారాయణ శంకుస్థాపన చేశారు.

జాతీయ ప్రాజెక్టుగా నాగార్జునసాగర్

గుంటూరు, డిశంబరు 10 : నాగార్జున సాగర్‌ను బృహత్తర జాతీయ ప్రాజెక్టుగా పెంపొందించాలనే ప్రతిపాదన ఒకటి ప్రణాళికసంఘపు పరిశీలనలోవుంది.

ఈ విషయాన్ని కర్నాటక భారీ నీటి పారుదల ప్రాజెక్టు సంస్థా సహాయమంత్రి శ్రీ సుభాష్ అస్తూరే వ

గంటల పంచాంగం

శ్రీ శార్వరి సం. మార్గశిర శుద్ధ అష్టమి 1975 డిసెంబరు 11 గురువారం శుద్ధ అష్టమి వ 9.25, పూర్వాభాద్ర వ. 2—14, వర్జ్యం లే. 1—03ల 2—51 కు.

1975 డిసెంబరు 12 శుక్రవారం శుద్ధ నవమి వ. 12—01, ఉత్తరాభాద్ర లే. 5—16, వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరు లేయని యొసరించిన
సరవర యుత్రియమ్బు తన మనంబునకగు దా
నొరులకు నవి సేయుకునికి
సరాయణము పరమ ధర్మమతములెల్లన్
(మహాభారతము)

శ్రీశార్వరి సం. మార్గశిర శుద్ధ అష్టమి గురువారం

లెబనాన్ పరిస్థితి

కొలది రోజులుగా కొంత ఉపశమించినట్లు కనిపించిన లెబనాన్ పరిస్థితి మళ్లా విషమిస్తున్నట్లుంది. అక్కడ ప్రత్యర్థి సాయుధ వర్గాలు, ఒప్పందాన్ని ఉల్లంఘించి, తిరిగి కాల్పులకు తలపడ్డాయి. మొన్న ప్రారంభమైన యీ కాల్పుల తీరు చూస్తే, మళ్లీ పెద్ద పెట్టున లెబనాన్‌లో అంతర్యుద్ధం కొనసాగుతుందా అని అనిపిస్తోంది.

క్రిస్టియన్, ముస్లిం మతపక్షాలకు చెందిన ఈ ప్రత్యర్థివర్గాల మధ్య అసలు ఈ అంతర్యుద్ధం ప్రారంభమయి ఇప్పటికి ఎనిమిది నెలలు అయింది. ఈ ఎనిమిది నెలల లోనూ 4600 మంది మరణించినట్లు, 10 వేల మందికి పైగా గాయపడినట్లు వార్తలు తెలుపుతున్నాయి. ఇంతటి మారణహోమానికి కారణమవుతున్న ఈ అంతర్యుద్ధాన్ని నివారించడానికి లెబనాన్ ప్రభుత్వం చేస్తున్న కృషి ఏమాత్రం ఫలించడం లేదనే చెప్పవచ్చు. ప్రభుత్వ ప్రయత్నంతో ఇప్పటికి 13 సార్లు ప్రత్యర్థి వర్గాల మధ్య కాల్పుల నిరమణ జరిగింది కాని నేనువెంటనే వాటిని ఉల్లంఘించడం జరిగి సాధించినదేమీ లేకుండా పోయింది. ఇది మత వర్గాల పోరాటమవడంవల్ల దేశ నాయకులనుకున్న వారు కూడా మతాభిమాన ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నందువల్ల ఈ అంతర్యుద్ధం నివారణ కష్టతరమవుతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకొనే కొందరు, శాశ్వత పరిష్కారంగా లెబనాన్ విభజనే ఉత్తమమని సూచించడం కూడా జరుగుతున్నది. దేశ విభజనకు క్రిస్టియన్లు సుముఖులైతే కావచ్చు నేమోగాని, ముస్లిం ప్రజలు అందుకు సమ్మతించగల అవకాశం కనిపించదు.

లెబనాన్ విస్తీర్ణం 4 వేల చదరపు మైళ్లు. దీని జనాభా 30 లక్షల లోనూ, ముస్లింలు క్రిస్టియన్‌ల దాదాపు చెరిసమంగా వున్నారు. దీనిని రెండుగా విభజిస్తే ఏర్పడే రాజ్యాలు ఎంత చిన్నవిగా వుంటవో అవి యేసాటి తమ స్వతంత్ర ప్రతిపత్తి నిలుపుకోగలవో వేరే వూహించనక్కరలేదు. అదీ గాక విశాల సిరియాలో లెబనాన్ అంతర్భాగమనుకునే సిరియా ప్రభుత్వం ఈ విభజన ప్రతిపాదనకు వ్యతిరేకించితీరుతుందనుకోడంలో కూడా సందేహం లేదు.

అదృష్టవశాత్తు ఇంతమటుకు లెబనాన్ అంతర్యుద్ధంలో బయటిపిరెవరూ ప్రమేయం పెట్టుకున్నట్లు లేదు. లెబనాన్‌లో స్థావరం ఏర్పరచుకున్న పాలస్తీనా గెరిల్లాలు కూడా ఈ పోరాటానికి దూరంగా వుంటున్నట్లే కనిపిస్తున్నది. కాని ఈ మతవర్గాల పోరాటం ఇలాగే కొనసాగితే ఎవరెవరు ఇందులో తల దూర్చుతారో, పరిస్థితి ఎట్లా పరిణమిస్తుందో చెప్పలేము. స్వతంత్ర దేశంగా లెబనాన్ ఉనికిని కాంక్షించే వారందరూ ఈ ప్రమాదాన్ని గుర్తెరిగి, ఇప్పటికయినా సమంజసమయిన పరిష్కారానికి కృషిచేయడం మేలు.

పత్రికావ్యాసంగంలో వాస్తవికత: జగన్మోహనరెడ్డి అభిభాషణ

హైదరాబాద్, డిసెంబర్ 10: వాస్తవికతను ప్రతిబింబించే దిశగా పత్రికా రచయిత ఆదర్శం కావాలని పత్రికా రచన చాలా బాధ్యతతో కూడిన వృత్తి గనుక జర్నలిస్టులు వార్తల ఎన్నికలో విచక్షణ, జాగరూకత ప్రదర్శించాలని ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థి సంఘం ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన వైస్ ఛాన్సిలర్ శ్రీ పింగళి జగన్మోహనరెడ్డి అన్నారు.

దేశంలో ఆరోజు కాలోజీ పత్రికా రచన వ్యాపార పంథాలో నడుస్తున్నదని ఆయన విచారం వెలిబుచ్చుతూ, ఇందుకు బలవత్తరమైన, రాజకీయ సంబంధమయిన తరితరాలు వున్నప్పటికీ నిర్భయాత్మక శైలిని ఎక్కువగా ప్రదర్శించాలనీ, రచనలు ఏకపక్షంగా వుండరాదనీ ఆయన వాదించారు.

తెలుగు జర్నలిజం

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు జర్నలిజం గురించి శ్రద్ధ చూపడం లేదన్న విమర్శకు జవాబిస్తూ, త్వరలోనే ఈ దిశలో తొలగలదనీ, ఇటీవలే తెలుగు జర్నలిజం బోధనకై అధ్యాపకుని ఎన్నిక జరిగినదనీ శ్రీ జగన్మోహనరెడ్డి చెప్పారు. రాష్ట్రంలో వున్న ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలు వాటి బోధనా కార్యక్రమాలను సమన్వయపరుస్తూ, ఒక్కొక్క విశ్వవిద్యాలయం ఒక్కొక్క రంగంలో ప్రత్యేక కోర్సులు నిర్వహిస్తూ, సహకార చేస్తున్న పనే మరొకరు చేయకుండా ఒక క్రొత్త మార్గంలో నడవాలని తీర్మానించి, వ్యవహరిస్తున్నవనీ, ఇందువలన కొంత పొదుపు కూడా సాధ్యపడుతుందనీ ఉపాధ్యక్షుడు వివరించారు.

స్థానిక ఇంగ్లీషు దినపత్రిక 'డక్కన్ క్రానికల్' మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. పట్టాభిరాం పత్రికారంగంలో 25 సంవత్సరాల సేవను పురస్కరించుకొని, సన్మానం జరిగింది. విద్యార్థి సంఘం పక్షాన శ్రీ జగన్మోహనరెడ్డి సన్మానపత్రాన్ని శ్రీ పట్టాభిరాంకి సమర్పించారు. కుమారి ప్రీతిమాథుర్ సన్మానపత్రాన్ని చదివారు. శ్రీ పట్టాభిరాం ఉపన్యసిస్తూ సమాధానమిచ్చారు.

ప్రారంభంలో జర్నలిజం శాఖాధిపతి ప్రొఫెసర్ యస్. కె. కుమార్ స్వాగతం చెప్పారు. విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ బి. ఎస్. రెడ్డి వందన సమర్పణ చేశారు.

ఈ ఏడాది జర్నలిజంలో పట్టభద్రులయిన విద్యార్థులకు శ్రీ భాస్క సుబ్బారావు అవార్డును గెలిచిన శ్రీ పి. యల్. విశ్వేశ్వరరావుకు అవార్డును శ్రీ జగన్మోహనరెడ్డి అందజేశారు.

లేఖలు

రైల్వే అధికారులకి ఒక ప్రశ్న

ఈ నిజాయితీ ఏడవ తారీఖు గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ నుంచి విజయవాడకి వస్తూ మొదటి తరగతిలో నుమూరు నగం సీటు ఖాళీగుండటం చూసి తన సీటు (54) ఎదురుగా ఉండే నుంచక సీటులో కూర్చున్నాడు. ఎదురు సీట్లు రెండూ ఖాళీగా ఉన్నాయి. 54 పక్క సీటులో నలుగురూ ఉన్నారు. ఆయన ఈ నిజాయితీ ఎదురు సీటులోకి మారటం చూసి 54 లోకి మారారు.

కొంతసేపటికి టిక్కెట్లు చూసేవ్యక్తి ఒకరు వచ్చి ఈ నిజాయితీని 54లోకి మారాలన్నారు. ఎదురుగా ఉన్న సీటులోకి ఎవరూ రానంతకాలం మారి కూర్చోవటం చేత వచ్చిన యిబ్బంది ఏమిటనే అడుగగా, రూల్ ప్రకారం సీట్లు మార కూడదనీ, తాము అనునితిచ్చినా తమ పై అధికారులు తమని తప్పు పడతారని ఆయనవట్టుపట్టటంతో (అనవసరమయిన వాదం ఎందుకని) ఈ నిజాయితీ తిరిగి 54 లోకి మారారు.

విమానాలలో కూడా ఇంత గట్టిగా సీట్లు నియమాలు పట్టించుకోరు. ఖాళీలు అన్ని ఉండగా నెంబరు మార కూడదన్న రూల్ అర్థంలేమిటో అర్థంకాదు!

ఎమర్జన్సీ కింద ప్రయాణికులకి అనవసరంగా కష్టం కలిగించటం రైల్వే అధికారుల ఉద్దేశం అయి వుంటుందని నమ్మటం కష్టంగావుంది! ఈ ప్రయాణికుడి సందేహం తీరుతుందని ఆశించవచ్చునా?

—ఆంధ్రపత్రిక ప్రతినిధి, విజయవాడ.

సమర సారథులు యోధులు కారా?

అయ్యా, హైదరాబాద్ సంస్థానము భారతదేశంలో విలీనం అగుటకు హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు ప్రజా పోరాటం జరిపి 'అఖండ విజయం సంపాదించినది. ఆ సమర కాలంలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ స్వామి రామానందతీర్థ గారి నిర్వహణానుసారముగ కార్యక్రమ నిర్వహణ రెండుగా చేయబడినవి. హైదరాబాదు సరిహద్దులయిన యూనియన్ ప్రాంతాలలో కార్యాలయాలు ఏర్పరచి ఉద్యమ కార్యక్రమ నిర్వహణకు కొందరు సమర్థులైన కాంగ్రెసువారు నియమించబడినారు. తదితరులు వారు నిర్ణయించే కార్యక్రమాలను హైదరాబాద్ ప్రాంతం అంతటా ఆమలు జరుపుటకూ ప్రజల నాయకత్వం చేయుటకూ నిర్ణయించబడిరి.

భారతప్రభుత్వం స్వాతంత్ర్య సమర యోధులకు పెన్సనులు ఇచ్చినది. అందులో ఆరు వేలకు పైబడినవి కనీ, తర్వాత కనీసం అరెస్ట్ వారెంటులున్నా పరేడీ, పోలీసు, కోర్టు రికార్డులు దాఖలు చేయవలె నని. అని తెలివారు ఎందరో యోధులున్నారు. హైదరాబాద్ ప్రజా సమరంలో కార్యక్రమాలుగా ఆనాటి ప్రభుత్వ పోలీసుస్టేషన్‌లూ కోర్టులూ నిర్మూలనమూ, అగ్నిదగ్ధములు కూడా గానింపబడినవి. ఇప్పుడు ఆ రికార్డులు కాంగ్రెసు ప్రభుత్వమే తేజలేనని నిజంధన చేస్తే ఎక్కడ తేవాలి?

ప్రభుత్వ నిబంధనలలో జైళ్లకు పోయినవారూ, వారంటుల ఉన్నవారికే అర్హత లివ్వబడినవి. ఇంకా అదే కాంగ్రెస్ ఆదేశంపై ప్రాంతీయులైన కర్నూలు, బెజవాడ తదితర ప్రదేశాలలో జోనల్ క్యాంపులలో ఉద్యమ సారథులుగా పని చేసినవారు లేకు లున్నారు, కాని వారి దిక్కు తప్పిపోయినారు. ఈ నిబంధనలలో సమరయోధులు అంటే సమర సారథులు కారా? సారథులు లేకుండానే యోధులు సమరం సాగించినారా?

ఆనాడు బెజవాడ క్యాంపు ప్రధాన నిర్వాహకులైన శ్రీ హయగ్రీవాచారిగారు ఈనాడు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి. ఆనాడు కర్నూలు జోనల్ ఆఫీసు ప్రధాన డిక్టేటరుగా శ్రీ పెగ వల్లా రెడ్డిగారు ఇప్పటి రాష్ట్ర కాంగ్రెసు శాసనసభాపక్ష కార్యదర్శి, పనిచేసారు. శ్రీ పల్లారెడ్డిగారు క్యాంపులో సమర్థవంతగా ఇంకే కార్యాలు అంపెట్టని 'భాగ్యనగర రేడియో', నిర్వహించినవారు నేటికీ కొనసాగాలంటే ఉన్నారు. వారు ఈ సమర సారథుల విషయం గట్టిగా కృషి చేసి, సఫలీకృతులు కావాలని ప్రార్థిస్తాను. ప్రభుత్వం సమర సారథులను నిర్లక్ష్యం చేయరాదని అర్థిస్తున్నాను.

గొట్టిముక్కల కృష్ణమూర్తి, గద్వాల.

నంద్యాలలో అతిసారవ్యాధి

అయ్యా, ప్రస్తుతం నంద్యాలలో అతిసార వ్యాధి నివారణ ప్రణాళిక జరుగుతున్నది. ఈ వ్యాధి మురికి, అశుభ్రత గల ప్రదేశాలలో వ్యాపించుచున్నది. ప్రణాళిక జరుగుతున్నది. ముఖ్యంగా బస్తీ లమినిల్యం సందర్శించు బోజన, లిసు బండారాలకు నిలయాలైన స్థానిక హోటళ్ళు, ఆరోగ్య సూత్రాలను తు. చ. తప్పకుండా పాటించేలా పురపాలకసంఘ ప్రత్యేకాధికారి, శానిటరీ డిపార్టుమెంటు వారు సత్వర చర్యలు తీసుకొని అతిసార వ్యాధి నిర్మూలనకు పాటుపడి ప్రజలను ప్రాణభీతి నుండి రక్షించవలసిందిగా విన్నవిస్తాను.

బి. మోహన్‌సింగ్, ఉప కార్యదర్శి, ఆ. ప్ర. టె. (క), ఇ. అసోసియేషన్, టైరుపుల్ ఏరియా, నంద్యాల 518 501.

కుడివైపే నడవాలి

అయ్యా, నేను ఒకానొక సర్కిలూరి నుండి ఎదురుకొనుకు నిజామాబాదు వచ్చాను. ఒక రోజు నిజామాబాదు రోడ్లు సర్వే చేస్తుండగా ఒక ఎలెక్ట్రిక్ పోల్‌కు ఒక బోర్డు ఉంది. అది ఏమిటో తెలుసా "ఎల్లప్పుడు రోడ్డుకు కుడి చేతి వైపే నడవవలెను". ఇదేదో కొత్త రూలేమో నని సైకిలుమీద నిజామాబాద్ పట్టణంలో కుడి వైపునకు తొక్కుకుంటూ పోతున్నా! ఎక్కడ 10 వి.ల కల్లా ఒక ఎర్రటోపీ సైకిలును గట్టిగా పట్టుకొంది. ఇక దాంతోటి గొడవ గొడవ జరిగింది.

డి. శరత్‌బాబు, బి. టి, బి. ఫిట్టర్, నిజామాబాదు.

రైతులకు సలహాలు

పందొమ్మిది వందల డెబ్బై ఐదు ఆంధ్రప్రదేశ్ జాగిరి మామిడి ఫెడరేషన్ రైతుల సింగ్ ఆర్డరు ఈ సంవత్సరం నవంబర్ ఏడవ తారీఖు నుండి అమలులోకి వచ్చింది. ఈ ఆర్డరు ప్రకారం క్షౌరర్లను గాని పవర్ క్షౌరర్లను గాని ఉపయోగించి లోపలి ఐదు స్టింటాళ్ల కంటే ఎక్కువగా బెల్లం, పటిక బెల్లం వగైరా తయారు చేయటానికి విధిగా రైసెన్సు పొంది వుండాలి. అందుకుగాను నిర్ణీతమైన దరఖాస్తులో నూరు రూపాయల ఫీజును కూడ ప్రభుత్వపు ట్రెజరీలో కట్టి ఆ ట్రెజరీ రశీదు వారి దరఖాస్తుతో జత పరచాలి. ఈ ఆర్డరు ప్రకారం యివ్వబడిన రైసెన్సు సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి సంవత్సరం పాటు అమలులో వుంటుంది. ఈ రైసెన్సు గడువు పూర్తి అయ్యే నెల రోజుల లోపుగా తిరిగి పండ రూపాయలు చలాన కట్టి మరో సంవత్సరానికి రైసెన్సును రెన్యూవల్, చేయించుకోవచ్చు. దరఖాస్తు నమూనాలకు, ఇతర వివరాలకు రైసెన్సు మంజూర్ చేసే వారి ప్రాంతపు అధికార్లను కలుసుకొని రైసెన్సులను పొందే ఏర్పాట్లు చేసుకోవాలి. రైసెన్సులను మంజూర్ చేసే అధికార్ల వివరాలు ఏమిటంటే :— శ్రీకాకుళం జిల్లాకు బొబ్బిలి షుగర్‌కేన్ ఇన్‌స్పెక్టర్, విశాఖపట్టణం జిల్లాకు అనకాపల్లి షుగర్‌కేన్ ఇన్‌స్పెక్టర్, తూర్పుగోదావరి జిల్లాకు సామర్లకోట షుగర్ కేన్ ఇన్‌స్పెక్టర్, పశ్చిమ గోదావరి జిల్లాకు తణుకు షుగర్‌కేన్ ఇన్‌స్పెక్టర్, కృష్ణా, గుంటూరు జిల్లాలకు పుయ్యూర్ షుగర్‌కేన్ ఇన్‌స్పెక్టర్, ప్రకాశం నెలూర్ జిల్లాలకు ఆయా జిల్లాలోని వ్యవసాయ డివ్యూటీ డైరెక్టర్లు, చిత్తూర్ జిల్లాకు చిత్తూర్ షుగర్‌కేన్ ఇన్‌స్పెక్టర్, అనంతపూర్, కడప, కర్నూలు, హైదరాబాద్ జిల్లాలకు ఆయా జిల్లాలోని వ్యవసాయ డివ్యూటీ డైరెక్టర్లు, నిజామాబాద్, జిల్లాకు బోదన్ షుగర్‌కేన్ ఇన్‌స్పెక్టర్, మెదక్ జిల్లాకు జహీరాబాద్ షుగర్‌కేన్ ఇన్‌స్పెక్టర్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు ఆయా జిల్లాలోని వ్యవసాయ డివ్యూటీ డైరెక్టర్లు ఈ రైసెన్సులను మంజూరు చేయగలరు.

వరి, చిరు ధాన్యాలు, పప్పు దినుసులు మొదలైన వాటిని సరైన ప్రదేశంలో సరైన పద్ధతిలో నిల్వ చేయకపోతే వాటికి పురుగులు పట్టి పాడైపోయే ప్రమాదముంది. కాబట్టి వీటిని నిల్వ చేసేటప్పుడు అవసరమైన జాగ్రత్తలన్నీ తీసుకోవటం మంచిది. (ప్ర. స. శా.)

జిల్లాపరిషత్తు కార్యాలయము కర్నూలు

ఆర్. ఓ. సి. నెం: ఇ1—7727/75.
తే. 2—12—75

టెండరు నోటీసు

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిగారి చిత్ర పటములకు ఫ్రేము చేయుటకు, కర్నూలు జిల్లా పరిషత్తు కార్యదర్శిగారిచే సీలు చేయబడిన టెండర్లు, కంట్రాక్టర్లచే 24—12—75వ తేదీ సాయంత్రము 1గం. లోపుగా కోరడమైనది. దీనికి సంబంధించిన టెండరు షెడ్యూలు వగైరా 23.12.75వ తేదీలోగ ఆఫీసు పనిచేయు వేళలలో దొరకును. టెండరు దారులు, షెడ్యూలుకొరకు జిల్లా పరిషత్తునకు రు. 10/— జమకట్టి టెండరు షెడ్యూలు పొందవచ్చును.

(సం) కె. ఎన్. గోపాలరావు
కార్యదర్శి.

టెండరు నోటీసు

విశాఖపట్నంవద్ద మా హార్బరు గోదాములో వద్ద నిల్వయున్న 7618 బస్తాల తడ పంచదారను మరియు 600 బస్తాల పంచదార స్పీసిఎస్‌ను కొనుగోలు చేయుటకు ఇండియన్ సుగర్ ఇండస్ట్రీ ఎక్స్‌పోర్టు కార్పొరేషన్ లిమిటెడ్, న్యూఢిల్లీ తరపున సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు షరతులు, నిబంధనలకు లోబడి నిర్ణీత ఫారములలో ఆర్డర్లను దాఖలు చేయవలెను. ఈ ఫారములు మా నుండి పుచితంగా పొందవచ్చును. అటువంటి టెండరు ఆర్డర్లు మాకు ఈ క్రింది చిరునామాకు టెండరులో తెలియజేసిన విధంగా 26 డిసెంబరు 1975 తేదీ శుక్రవారంలోగా దాఖలుచేయవలెను.

పారీ & కో లిమిటెడ్
30—9—3/1. రంగారావు
దాబా గార్డెన్స్,
విశాఖపట్నం—4.

తిరువూరు గ్రామ పంచాయితి

తిరువూరు, కృష్ణా జిల్లా
Roc.No. 1382/75-A3 dt. 3-12-75

టెండరు నోటీసు

1975—76వ సంవత్సరములకు తిరువూరు గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెల్పిన అయిటములు సప్లయి చేయుటకు 19.12.1975 వ తేది సాయంత్రం గంటలు 4—00 ల వరకు ఈ దిగువ సంతకముచేసిన వారిచే సీల్డు టెండర్లు స్వీకరింపబడి తిరిగి అదేరోజు సాయంత్రము 4.30 గంటలకు పోజరు కాబడు టెండరుదార్ల సమక్షమున సీల్డు తెరువబడును. నిర్ణయించిన ధరావత్తును చెల్లించి టెండరు పెట్టనలయును టెండరు షరతులు కావలసిన వివరములు ఈ కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొన వచ్చును.

1. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు స్పెసిఫికేషన్ ప్రకారముగా డ్రస్సులు సప్లయి చేయుట
ధరావత్తు :— రు. 30—00
2. మినియల్స్ మరియు ఇన్‌ఫెరియర్స్ సిబ్బందికి కాకీ ఖాదీ దుస్తులు సప్లయి చేయుట.
ధరావత్తు రు. 50—00
3. మినియల్స్ మరియు ఇన్‌ఫీరియర్స్ సిబ్బందికి చెప్పులు సప్లయి చేయుట
ధరావత్తు రు. 20—00

(సం.) టి. దేవరాజునుధి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

శ్రీ బాలాజీ ఖండసారి షుగర్స్, ఏపూరు (హనుమాన్ జంక్షన్)

ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు తాలూకా ఏపూరు గ్రామములోని (హనుమాన్ జంక్షన్ వద్ద) శ్రీ బాలాజీ ఖండసారి షుగర్సు అను పేరుతో వ్యవహరింపబడుచున్న రీవర్వేషనం 22—24/1 యం 8—39 సెంట్లు స్థలమునూ అందులో వున్న ఖండసారి షుగర్ ఫ్యాక్టరీ అందుకు సంబంధించిన వర్కింగు ఖండీషనులో వున్న యూనిట్సు మిషనరీలకరమములు బిల్డింగ్సు (రోజు కి 250 టన్నుల చెరుకు ఆడగలిగిన కెపాసిటీ వగైరాలతో) సదరు అన్నులయొక్క ఫరం వోనర్సు తేది 4.12.1975 నం.రం తేదీన ప్యానచేసిన తీర్మానము ప్రకారము తేది 16.12.1975వ తేదీన పిల్లు అవరణలో ఉదయం గం. 11కు వద్దకుగా విక్రయ మనుట వేలం పెట్టబడును. కావున కావలసిన వారు పాటలో పాల్గొనుటకు రు 5000బు ధరావత్తు కట్టి పాటలో పాల్గొనవచ్చును. పాట షరతులు పాటదారులందు తెలియ పరచబడును.

